## List of activities to sensitize of students and employees to the constitutional obligations: values, rights, duties and responsibilities of citizens

| Sl.No. | Title of the program | Date of the program | Number of Participants |
|---|---|---|---|
| 1 | National Voter’s Day | 25th January | 50 |
| 2 | Republic Day | 26th January | 100 |
| 3 | Independence Day | 15th August | 100 |
| 4 | Legal awareness | 11-03-2020 | 50 |
| 5 | Voters awareness | 25-01-2019 | 35 |




**PARTICIPATION OF OUR STUDENTS IN NATIONAL VOTERS DAY RALLY**




NATIONAL VOTERS DAY  AWARENESS RALLY  OATH  OUR STUDENTS




NATIONAL VOTERS DAY RALLY  ORGANISED OUR STUDENTS




NATIONAL VOTERS DAY ORGANISED HUMAN CHAIN




VOTERS ENROLLMENT PROGRAMME


G.D.C, Bellampally




ENROLLEMENT OF YOUNG VOTERS OF OUR COLLEGE





Independence Day celebrations





Independence day celebrations




LEGAL AWARENES PROGRAMME




**LEGAL AWARENES PROGRAMME**

# చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

▸ బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రమేష్




మాట్లాడుతున్న బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రమేష్

**బెల్లంపల్లిటౌన్, మార్చి 11:** విద్యార్థి దశ నుంచే విద్యార్థులు పూర్తిగా చట్టాలపై అవగాహన కల్గి ఉండా లని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రమేష్ అన్నారు. బుధవారం బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా మహిళా హక్కులు.. మానవ హక్కులు అనే అంశంపై నిర్వహించిన అవ గాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్రథమ శిరిష, ద్వితీయ మధు, తృతీయ మౌనికలకు బహుమతులు అంద జేసి అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడి రాణిం చాలని తెలిపారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లి దండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చట్టా లపై అవగాహన కలి ఉండాలని, తమకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు దాని పరిష్కారం కోసం న్యాయవాదులను సంప్రదించా లన్నారు. బార్ అసోసీయేషన్ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మఅభిమానంతో పాటు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలన్నారు. సమస్యలను తట్టుకొని పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఠాకూర్ గోపికిషన్‌సింగ్, చేను రవికుమార్, ప్రిన్సిపా ల్ గోపాల్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీలత, ఇంటర్నల్ కంప్లైట్ కన్వీనర్ శ్రీలత, అధ్యాపకులు మోహన్, శంకర్, గంగయ్య, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

er.andhrajyothy.com

# స్త్రీలు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

## – జూనియర్ సివిల్ జడ్జి రమేష్




బెల్లంపల్లి(డీకే చాటింపు): విద్యార్థినులు, యువతులు, మహిళలు చట్టం, న్యాయం పై అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి సివిల్ కోర్టు న్యాయమూర్తి రమేష్ అన్నారు,బుధవారం మహిళ దినోత్సవం సందర్భంగా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి రమేష్ పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి ఆకట్టుకున్నారని, చట్టాలపై విద్యార్థులకు ఇంతటి స్థాయిలో అవగాహన ఉండడం హర్షణీయం అన్నారు. విద్యార్థులు ముందు ముందు ఇలాంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థినిలు ఆత్మాభిమానం తో పాటు ఆత్మవిశ్వాసం కూడా కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో ఎదురయ్యే సమస్యలను తట్టుకుని న్యాయపరంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ప్రిన్సిపాల్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రభుత్వ కళాశాలలో అన్ని విధాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. చదువుతోపాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొనెలా వాళ్లని ప్రోత్సహిస్తున్నామని అన్నారు సీనియర్ న్యాయవాది గోపి కిషన్ మాట్లాడుతూ, విద్యార్థినిలు వారి హక్కులను తెలుసుకుని ముందుకు సాగాలన్నారు. చట్టాలపై అవగాహన ఉంటే జీవితం ఉన్నతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుమతులు పొందిన విద్యార్థులు శిరీష, మధు, మౌనిక, రవితేజ, రేణుక లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాలకు వచ్చిన జడ్జికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, సహాయ ఆచార్యులు గంగయ్య, కుమారస్వామి, అర్చన, అధ్యాపకులు మోహన్, శంకర్, ప్రభాకర్, డాక్టర్ రజిత, డాక్టర్ కంబాల మురళీకృష్ణ, రేష్మ, సత్యం, తిరుపతి, చంద్రశేఖర్, రవి, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.